క్లుప్తంగా

అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వండి..

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్యను సింగరేణి పుట్టినిల్లైన ఇల్లెందు – పూసపల్లివాసులు కలిసి శాలువ, పూలమాలతో సత్కరించారు. గురువారం జీఎం ఛాంబర్‌లో కృష్ణయ్యను కలిసిన సింగరేణి పుట్టింది పూసపల్లి గ్రామంలోనని, చివరి మైన్ కూడా త్వరలో రాబోవు ఓసీ కూడా తమ గ్రామంలోనంటూ అభివృద్ధిలో గ్రామానికి ప్రాధాన్యం ఇవ్వాలని జీఎంను కోరారు. మారేపల్లి కుమారస్వామి, సకినాల రాజేశ్వరరావు, మేకల శంకర్, కొమరయ్య తదితరులున్నారు.

ఏరియాలో పర్యటన..
సింగరేణి ఇల్లెందు ఏరియాలో జీఎం కోఆర్డినేషన్ ఎస్‌డీ సుభానీ పర్యటించారు. గురువారం ఇల్లెందులోని జీఎం వీసం కృష్ణయ్యను ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, లక్ష్య సాధనపై చర్చించారు. నూతన జేకే ఓసీ కోల్‌మైన్ ఏర్పాటు స్థితిగతులను జీఎంను అడిగి తెలుసుకున్నారు.

విద్యా ప్రమాణాలు పెంచుతాం..

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు సింగరేణి సీఎండీ చొరవతో కృషి చేస్తున్నామని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ అన్నారు. గురువారం సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ సిలబస్‌ను సెక్టార్–2లోని రామగుండం పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నామని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు ఎంప్లాయిమెంట్ పెరిగే విధంగా కళాశాలలో పాత కోర్సులతో పాటు కొత్త కోర్సులను అమలు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం, క్రీడా స్ఫూర్తిని పెంచేందుకుగాను సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలను కూడా నిర్వహించనున్నట్లు వివరించారు. తన కృషిని కొంతమంది ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

యూఆర్‌ఎస్‌ను సందర్శించిన ఎంఈఓ

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎంఈఓ ప్రభుదయాళ్ గురువారం సందర్శించారు. ఈ ప్రత్యేక పాఠశాలను కేవలం అవసరాలు ఉన్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నందున ఈ పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్వాహకులను సూచించారు. కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందున ప్రతీఒక్కరు విద్యార్థుల సంక్షేమం కోసం పని చేయాలన్నారు.

హాస్టల్ నిర్మాణం ప్రారంభించండి..

పాల్వంచ: పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీఎం ఉష పథకం కింద మంజూరైన ఇంటిగ్రేటెడ్ లేడీస్ హాస్టల్ నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం అన్నారు. గురువారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ.. హాస్టల్ నిర్మాణానికి రూ.10 కోట్లు విడుదలైనట్లు చెప్పారు.

దేవస్థానం షాపులకు వేలంపాట

జూలూరుపాడు: పాపకొల్లు శ్రీ ఉమాసోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలోని షాపింగ్ కాంప్లెక్స్ గదులకు గురువారం వేలంపాట నిర్వహించారు. ఏడు గదులను మూడు సంవత్సరాల కాలపరిమితికి కొత్తగూడెం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బేల్ సింగ్ పర్యవేక్షణలో వేలం జరిగింది. ఏడు గదులకు పాట మొత్తం రూ.29,200 వచ్చిందని బేల్ సింగ్ చెప్పారు. గత ఏడాది కంటే రూ.3,750 అధికంగా ఆదాయం వచ్చినట్లు చెప్పారు. అనంతరం ఆలయ హుండీ లెక్కింపు జరిగింది. 20 నెలలకు హుండీ ఆదాయం రూ.61,406 వచ్చినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎల్‌వీ వెంకట్రావు, ఆలయ ప్రధాన అర్చకులు మధు కుమార్ శర్మ, జీపీ సెక్రటరీ వెంకట్, గ్రామస్తులు పి.శ్రీనివాసాచారి, ధర్మరాజుల వెంకటనారాయణ, నవీన్ రాథోడ్ పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

సుజాతనగర్: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై ఎం.రమాదేవి అన్నారు. ఖమ్మం, కొత్తగూడెం ప్రధాన రహదారిపై నాయకులగూడెం గ్రామం వద్ద గురువారం విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాల పత్రాలను పరిశీలించారు. మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల కారణంగా పలు కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే క్షేమంగా ఉంటారని తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇతర పత్రాలను వెంట ఉంచుకొని, హెల్మెట్ తప్పక ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు.

అలుగు వాగుపై బ్రిడ్జి నిర్మాణం

- కష్టాల కడలి నుంచి గట్టెక్కినట్లే..!
- ఇల్లెందులపాడు శ్మశానవాటికకు వెళ్లేందుకు తప్పిన ఇబ్బందులు
- సింగరేణి సహాయంతో శరవేగంగా పనులు


వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

ఇల్లెందు: ఇల్లెందులపాడు హిందూ శ్మశానవాటిక అలుగు వాగు మీద ఇనుప వంతెన పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రెండేళ్లుగా అక్కడి ప్రజలు అలుడు వాగు దాటి శవాలను తరలించటం కష్టంగా మారిన విషయం విదితమే. ఇక ఏటా వర్షాకాలంలో శవాలను అలుగు వాగు దాటించి ఖననం చేయటం ఎంతో కష్టంగా మారింది. అక్కడి కౌన్సిలర్ కటకం పద్మావతి పలుమార్లు మున్సిపల్ కౌన్సిల్‌లో పట్టుబట్టింది. అయినా నిధులు లేవని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేమని పాలకవర్గం తేల్చి చెప్పింది. దీంతో ఆమె ఈ విషయాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లింది. అయితే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలంటే ఎక్కువ నిధులు కావాల్సి వస్తుండడంతో తక్కువ నిధులతో పనులు చేయాలని నిర్ణయించారు. సింగరేణి సహకారంతో మిట్టపల్లి మసివాగు మీద తాత్కాలిక ఇనుప బ్రిడ్జి తరహాలో ఇల్లెందులపాడు హిందూ శ్మశానవాటిక కోసం అలుగు వాగు మీద బ్రిడ్జి నిర్మాణం చేయాలని అందుకు సింగరేణి సహకారం తీసుకోవాలని భావించారు. గత జీఎం జాన్ ఆనంద్ సహకారంతో మైన్స్‌లో వాడి వదిలేసిన ఐరన్‌తో తాత్కాలిక బ్రిడ్జిని తక్కువ వ్యయంతో పూర్తి చేయాలని చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ కటకం పద్మావతి కలిసి విన్నవించారు. బ్రిడ్జి నిర్మాణానికి తగినంత ఐరన్ పైపులు సమకూర్చేందుకు ఒప్పుకున్న ఆనాటి జీఎం జాన్‌ఆనంద్ స్వయంగా అలుగు వాగును సందర్శించి పరిశీలించారు. ఆ వెనువెంటనే ఐరన్ పైపులు సమకూర్చారు.

ఈ నెలాఖరు నాటికి పూర్తి..
ఇల్లెందు పట్టణంలో అంతర్భాగంగా ఉండే ఇల్లెందులపాడు హిందూ శ్మశానవాటికకు ఇల్లెందులపాడు మంచినీటి చెరువు అలుగు వాగు ఆటంకంగా మారింది. దీని ప్రభావం వల్ల వర్షాకాలంలో వాగు దాటించటం కష్టంగా మారటంతో శవాలను ఖననం చేసేందుకు సంబంధీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించాలని భావించి ఈ నెల మొదటి వారంలో అలుగు వాగు మీద ఐరన్ పైపులతో బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి కానున్నాయి. ఇందుకు పనులు శరవేగంగా సాగుతున్నాయి.

రూ.5 లక్షల ఖర్చు..
అలుగు మీద హిందూ శ్మశానవాటికలోకి శవాలను తరలించి ఖననం చేసేందుకు రూ.5 లక్షల వ్యయంతో ఐరన్ వంతెన నిర్మాణం చేపట్టారు. అదే అలుగు వాగు మీద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలంటే కనీసం రూ. 50 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంది. అయితే సింగరేణి సమకూర్చిన పైపులతో వాగులో పిల్లర్ల నిర్మాణం చేసి పైపులతో వంతెన నిర్మాణం చేపట్టారు.

వాగు కష్టాలు తీరినట్లే..
రెండేళ్లుగా ఇల్లెందులపాడు హిందూ శ్మశానవాటికకు మృతదేహాలను అంత్యక్రియలకు తరలించటం తలకు మించిన భారంగా మారింది. ఈ క్రమంలో ఈ అలుగు వాగు మీద కొత్త ఏడాదిలో ఐరన్ వంతెన ప్రారంభం కానుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వేగంగా పూర్తి చేయాలి..



రెండేళ్లుగా నరకం అనుభవిస్తున్నాము. ఇప్పటికైనా తాత్కాలిక ఐరన్ వంతెన నిర్మాణం అయినా నిర్మాణం అయితే ప్రజల కష్టాలు తీరతాయి. పలుమార్లు అధికారులు, చైర్మన్, కమిషనర్, డీఈ, ఏఈ, సింగరేణి జీఎం చుట్టూ తిరిగి అలిసిపోయాం. ఇప్పటికైనా పనులు వేగంగా చేయించాలి.
– కటకం పద్మావతి, కౌన్సిలర్, ఇల్లెందులపాడు

ఈ నెలాఖరునాటికి పూర్తి చేస్తాం..



నిధులు లేకపోవడంతో బ్రిడ్జి పనులు ఆలస్యం అయ్యాయి. ప్రస్తుతం రూ.5 లక్షలతో ఐరన్ బ్రిడ్జి పనులు సాగుతున్నాయి. కేవలం హిందూ శ్మశానవాటికలోకి మృతదేహాలను తరలించేందుకే కాబట్టి ఐరన్ బ్రిడ్జి నిర్మాణం చేయిస్తున్నాము. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తవుతాయి.
– దమ్మాలపాటి వెంకటేశ్వరావు, చైర్మన్, ఇల్లెందు

పేదల ఇంటికి 'ఇందిరమ్మ' సర్వే బృందాలు



జూలూరుపాడు: వెంగన్నపాలెంలో సర్వే చేస్తున్న ఎంపీడీఓ తులసీరామ్, సెక్రటరీ లక్ష్మణ్

ఇల్లెందు: ఎట్టకేలకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం అయింది. గురువారం ఇల్లెందు పట్టణంలో 4,9,10,13 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను చేపట్టారు. గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల ఆధారంగా వారి ఇళ్లకు వెళ్తున్నారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి ఫొటోలు, ఇంటి స్థలం, అద్దె ఇల్లు అయితే ఆ వివరాలను సర్వే బృందాలు యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. సర్వే తీరును మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ శ్రీకాంత్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలీ, కౌన్సిలర్లు సయ్యద్ ఆజమ్, రేళ్ల నాగలక్ష్మి, నవీన్, రవీందర్ పాల్గొన్నాయి.

జూలూరుపాడు: పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభమైంది.

ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. పంచాయతీ సెక్రటరీలు ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ డి.కరుణాకర్‌రెడ్డి, ఎంపీఓ తులసీరామ్ పర్యవేక్షించారు.

ఖాళీలను భర్తీ చేయండి..


మాట్లాడుతున్న మోతీలాల్

ఇల్లెందు: ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని పీవైఎల్ డిమాండ్ చేసింది. గురువారం ఇల్లెందులోని ఎన్డీ కార్యాలయంలో జరిగిన పీవైఎల్ సమావేశంలో రాష్ట్ర నాయకులు మోతీలాల్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య తీవ్రమైందని తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖల్లో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. నోటిఫికేషన్లు ఇవ్వటం, రద్దు చేయటం వల్ల నిరుద్యోగుల తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. కోచింగ్‌ల పేరుతో రూ.కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాల కల్పన బూటకం అని తేలిపోయిందన్నారు. ఈ సమావేశంలో జోగ కృష్ణ, ఇర్పవిజయ్, జోగ రమేష్, మడకం సురేష్, బావ్‌సింగ్, తారాచందు, లక్ష్మణ్, మాలు, కమటం మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డే వేడుకలను అడ్డుకుంటాం..

సింగరేణి(కొత్తగూడెం): డిసెంబర్ 23న సింగరేణి డే ఉత్సవాల సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మధు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం వివక్షను ఖండించాలన్నారు. ఒకే గమ్యం.. ఒకే లక్ష్యం.. ఒకే కుటుంబం.. అనే నినాదానికి, ఆచరణకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు.

అధికారుల కుటుంబం వేరు, పర్మనెంట్ కార్మికుల కుటుంబం వేరు, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబం వేరుగా సింగరేణి యాజమాన్యం వ్యవహరిస్తోందన్నారు. సింగరేణి యాజమాన్యం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను బానిసలుగా, రెండోతరగతి పౌరులుగా చూస్తోందన్నారు. కోలిండియా వేతనాలు అమలులో, కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పనలో క్యాంటీన్ సౌకర్యం, పండుగ, జాతీయ సెలవులు అమలులో, వృత్తి పన్ను మినహాయింపు, ఖాళీ క్వార్టర్ల కేటాయింపులో, కేటగిరి ఆధారంగా సెమీస్కిల్డ్, హైలీ స్కిల్డ్ వేతనాలు చెల్లించటంలో మైన్స్ చట్టం కాంట్రాక్ట్ లేబర్ చట్టం ఇతర చట్టాలను అమలు చేయటంలో, వేతనాల చెల్లింపులో మైన్స్ చట్టం కాంట్రాక్ట్ లేబర్ చట్టం, ఇతర చట్టాల అమలు, స్వీట్స్ పంపిణీలో, చివరికి ప్రమాదంలో మృతి చెందితే రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వటంలో కూడా తేడా చూపిస్తున్న నేపథ్యంలో ఈనెల 23న జరగనున్న సింగరేణి డే వేడులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

ప్రేమతత్వమే ఏసుక్రీస్తు సందేశం


ఇల్లెందురూరల్: కోలాటం ఆడుతున్న మహిళలు

కొత్తగూడెంఅర్బన్: ప్రేమకు, శాంతికి ప్రతీక క్రిస్మస్ అని, క్రీస్తు మార్గం ప్రపంచ మానవాళికి అనుసరణీయమని 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగధర్‌బండారి అన్నారు. గురువారం రగులుతున్న అగ్ని చర్చి ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. హాజరైన కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి, పాస్టర్ డేవిడ్ పాల్ కేక్ కట్ చేశారు. మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా వేడుకలు జరుపుకోవడం అభినందనీయం అన్నారు.

ఘనంగా మామిడిగూడెం చర్చి వార్షికోత్సవం..
ఇల్లెందురూరల్: మామిడిగూడెం పాల్ దేవాలయం (చర్చి) 49వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానికులు ఉదయమే చర్చికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాస్టర్లు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బిషప్ కె.పద్మారావు, విజయ, విశ్వం, సునీల్, శ్రీధర్, ఆముదాల ప్రసాద్, ఏసురత్నం, ప్రతాప్, జి.అశ్విన్‌కుమార్, డి.స్వామిదాసు, సబస్టీన్, సూర్యప్రకాష్, తోకల సృజన్ తదితరులు పాల్గొన్నారు.

16న ఆటో, మోటారు వర్కర్ల సంఘం మహాసభ


మాట్లాడుతున్న రాయల సిద్దు

జూలూరుపాడు: ఈనెల 16న టేకులపల్లిలో జరగనున్న ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా నాయకులు రాయల సిద్దు పిలుపునిచ్చారు. గురువారం జూలూరుపాడులో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 ఇస్తామన్న హామీ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో, మోటార్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అశోక్, పత్తిపాటి మోహన్, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌కు టీవీ వితరణ

పాల్వంచ: పాల్వంచ ప్రెస్‌క్లబ్‌కు బూర్గంపాడు ప్రభుత్వాస్పత్రి మెడికల్ ఆఫీసర్ ముక్కంటేశ్వరరావు గురువారం ఎల్ఈడీ టీవీని వితరణగా అందజేశారు. కార్యక్రమంలో కొండలరావు, సుభానీ, ఆర్.సంజీవ్ కుమార్, చంద్ర నర్సింహారావు, రజాక్, పోటు పుల్లారావు, ఎం ఎ.వాజీద్, అబ్బురాం, జగదీష్, వీరభద్రం, పవన్, రామచందర్, సంతోష్ పాల్గొన్నారు.

గడువు పెంపు..

పాల్వంచ: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువును డిసెంబర్ 16వ తేదీ వరకు పొడిగించినట్లు స్టార్ చిల్డ్రన్ స్కూల్ కోఆర్డినేటర్ జి.భాస్కర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9866806532 నంబరులో సంప్రదించాలని కోరారు.

చంద్రన్న వర్గంలో చేరిక

పాల్వంచ: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దా చంద్రన్న పార్టీ జిల్లా కార్యదర్శి బానోతు ఊక్లా ఆధ్వర్యంలో గురువారం పాల్వంచలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచికంటినగర్ ఏరియాలోని వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు చంద్రన్న వర్గంలో చేరారు. నక్కా లావణ్య, జక్కుల మరియమ్మ, కుమార్, భాగ్యలక్ష్మి, శేఖర్, శాంతి, కీర్తన, మణికంఠ, వీరమల్ల ఉమ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాలలంతా ఐక్యంగా ఉండాలి

పాల్వంచ: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేంగా దళితులంగా ఐక్యం ఉండాలని జిల్లా మాలమహానాడు సంఘం అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు కోరారు. గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిన బహిరంగ విచారణ కార్యక్రమంలో జస్టిస్ డాక్టర్ షమీ అక్తర్‌ను మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఇందుకు ప్రభుత్వం సహకారం అందించాలన్నారు.

'మహాలక్ష్మి'ని అందజేయండి..


మెప్మా సమావేశంలో మాట్లాడుతున్న పద్మ

సింగరేణి(కొత్తగూడెం): ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలో ఉన్న పేద, మధ్యతరగతి మహిళలకు ప్రతీనెల ఇస్తామన్న రూ.2500 అమలు చేయాలని 10వ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ చమన్‌లో జరిగిన భగత్‌సింగ్, మదర్ థెరిస్సా మెప్మా సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, విద్యుత్ బిల్లు, రూ.500కే వంటగ్యాస్ వల్ల మిగిలే మొత్తాన్ని పొదుపు చేసుకొని సంఘాల ద్వారా కుటుంబ అభివృద్ధి పాటుపడాలని సూచించారు. పిల్లల చదువులకు మెప్మా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వితంతువులు, 58 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. మెప్మా సీఓ శాంతకుమార్, చంద్రశేఖర్, ఎం.కవిత, సబీనా, బానోత్ సునీత, ఆసీఫా పాల్గొన్నారు.

హక్కులు, చట్టాలపై అవగాహన


మాట్లాడుతున్న స్వర్ణలత లెనినా

జూలూరుపాడు: పడమటనర్సాపురం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా ఆదేశాల మేరకు చైల్డ్ హెల్ప్ లైన్ వారి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినులకు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు బాల్య వివాహాలు, బాలల హక్కులు, పోక్సో చట్టంపై విద్యార్థినులకు వివరించారు. టోల్ ఫ్రీ నంబర్ 1098కు ఫోన్ చేసి సమస్యను వివరించవచ్చన్నారు. బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు. చిన్న పిల్లలను పనిలో పెట్టడం చట్ట విరుద్ధమన్నారు. చిన్న పిల్లలతో పని చేయిస్తున్నట్లు తెలిస్తే తక్షణమే 1098కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఏజీహెచ్ఎస్ హెచ్ఎం సుభద్రమ్మ, చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యురాలు లలిత, డీసీపీయూ ఐసీపీఎస్ సిబ్బంది లత, మిషన్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి


ఇల్లెందురూరల్: నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ ధన్‌సింగ్

ఇల్లెందురూరల్: స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని ఎంపీడీఓ ధన్‌సింగ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రాజకీయ పక్షాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు గ్రామపంచాయతీలలో ఓటర్ల వివరాలు, వార్డుల వారీగా ఓటర్ల విభజన, పోలింగ్ బూత్‌ల వివరాల ప్రక్రియను పూర్తి చేసి సంబంధిత గ్రామపంచాయతీలు, పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించామని చెప్పారు. ఎన్నికల సంఘం ఎప్పుడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండేందుకు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఆయా అంశాలలో ఏవైనా లోటుపాట్లు ఉంటే నేరుగా తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ చిరంజీవి, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి గురువారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రామ పంచాయతీ వార్డుల పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ తులసీరామ్, గోపు రామకృష్ణ, చావా వెంకటరామారావు, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, బానోత్ ధర్మా, చలమల గోవిందు, తంబర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి..

జూలూరుపాడు: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కే చాంద్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జూలూరుపాడులో ఆయన మాట్లాడుతూ... పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచకుండా వంట ఏజెన్సీలను ప్రైవేట్ వారికి అప్పగిస్తామంటూ ప్రభుత్వం వర్కర్లను బెదిరించడం సరైంది కాదన్నారు. వర్కర్లకు కనీస వేతనం రూ 20,000 ఇవ్వాలన్నారు. వంట షెడ్లు నిర్మించడంతోపాటు, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

జీపీ కార్మికుల సమస్యలు..
గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి వై.గోపాల్‌రావు అన్నారు. గురువారం ఆయన జూలూరుపాడులో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినప్పటికీ ఎన్నికల సమయంలో జీపీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలన్నారు. జీపీ కార్మికులకు పని భారం పెరిగిందన్నారు. మల్టీ పర్పస్ విధానం జీపీ కార్మికుల పాలిట శాపంగా మారిందన్నారు. ఈనెల 20 లోగా జేఏసీ నాయకులను ప్రభుత్వం పిలిచి సమస్యలు పరిష్కరించకపోతే జీపీ కార్మికులు నిరవధిక సమ్మె చేపడతారని హెచ్చరించారు. 14వ తేదీన కొత్తగూడెం సీఐటీయూ కార్యాలయంలో జరగనున్న జిల్లా సన్నాహక సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు జీపీ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

గందరగోళానికి గురిచేయొద్దు


మాట్లాడుతున్న రామారావు

కొత్తగూడెంఅర్బన్: రాష్ట్రంలో ఉద్యోగస్తుల సమస్యలు ముఖ్యమైనవి 54 ఉండగా అందులో ఏదీ సమస్య కానట్టు ఉద్యోగస్తులను గందరగోళం చేయడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల కార్మిక, పెన్షనర్ల జేఏసీ చైర్మన్ అమరనేని రామారావు అన్నారు. గురువారం కొత్తగూడెంలో విలేకరుల మాట్లాడుతూ.. ఇప్పటికే సీఎం, డిప్యూటీ సీఎంను కలిసి సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. వీటిపై వారు స్పందిస్తూ విడతలవారీగా సమస్యలను పరిష్కరిస్తాం అని తెలిపారని, దానిపై రాష్ట్ర జేఏసీ సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగులందరికీ తెలియజేయడం జరిగిందన్నారు. సంఘం కన్వీనర్ వెంకట పుల్లయ్య, అసోసియేషన్ కార్యదర్శి దొడ్డా పుల్లయ్య, టీఎన్‌జీఓ జిల్లా కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, టీజీఓ జిల్లా కార్యదర్శి మహేష్, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కొత్తగూడెంఅర్బన్: వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఇల్లెందు: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ టీఎం ఎమ్మార్పీఎస్ నేతలు కమిషన్ ఎదుట హాజరై వినతిపత్రం అందజేశారు. గురువారం మేకల శ్యాం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఖమ్మంలో కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో పృథ్వీరాజ్, ముత్తయ్య, సతీష్, దుర్గారావు, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

జూలూరుపాడు: ఎస్సీ వర్గీకరణ చేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పును అమలు చేయాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వర్గీకరణ కమిటీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మోదుగు రామకృష్ణ, వేల్పుల నరసింహారావు, కోటా కుమార్, పోతురాజు నాగరాజు, తంబర్ల పుల్లారావు పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్: మాదిగ ఉపకులాల ఏబీసీడీ వర్గీకరణకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హైకోర్టు మాజీ మెజిస్ట్రేట్ షమీమ్ అక్తర్‌ను గురువారం ఖమ్మంలో కలిసి కొత్తగూడెం జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. వర్గీకరణ కోసం మందకృష్ణ చేసిన కృషి ఎంతో గొప్పదని, వర్గీకరణకు మద్దతు తెలిపి అందరికి న్యాయం చేయాలని కోరినట్లు వివరించారు. సలగంటి బాబన్న, మంద శ్రీరాములు, సంజీవరావు, కొమురెల్లి అశోక్, కనుకుంట్ల రాజు పాల్గొన్నారు.